ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ లక్ష్యం


మాట్లాడుతున్న రాజశేఖర్‌రెడ్డి

లింగోజిగూడ: ప్రజా సంక్షేమం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైన పాలన అందిస్తున్న ఘనత రేవంత్ రెడ్డికే దక్కుతుందని కాంగ్రెస్ పార్టీ జీహెచ్‌ఎంసీ ఫ్లోర్ లీడర్ దర్పల్లి రాజశేఖర్‌రెడ్డి అన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా లింగోజిగూడ డివిజన్ పరిధి శాతవాహనగర్‌లో సోమవారం ప్రజాపాలన సంబరాలను నిర్వహించారు.ఈ సందర్భంగా రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. ఇప్పటి వరకు రాష్ట్రంలో రూ.830 కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ అందజేసి రేవంత్‌రెడ్డి ఘనత సాధించారన్నారు. అవినీతి, అక్రమాలకు చిరునామాగా మారిన బీఆర్‌ఎస్ కాంగ్రెస్‌ను విమర్శించడం విడ్డూరంగా ఉందన్నారు.బీఆర్‌ఎస్ రుణమాఫీ చేస్తానని రెండుసార్లు అధికారంతోకి వచ్చినా చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఆరోపించారు. రైతుల పక్షపాతి అయిన కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం వచ్చిన వెంటనే రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేసిందన్నారు. ఎల్‌బీనగర్ సర్కిల్ డీసీ సేవాఇస్లావత్, ఈఈ కార్తీక్, ఏఎంహెచ్‌ఓ నగేష్‌నాయక్, డీఈ రవిచంద్ర, నాయకులు కందికంటి శ్రీధర్‌గౌడ్, రాజేశ్వరీ, వసంత, ప్రవీణ్‌రెడ్డి, రోహిత్, విష్ణు, నరేష్, వెంకట్, గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి


పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బలాల


చెక్కులు అందజేస్తూ..

చాదర్‌ఘాట్: ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకోవాలని మలక్‌పేట ఎమ్మెల్యే బలాల అన్నారు. సర్కిల్–6 జీహెచ్‌ఎంసీ యూసీడీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రపంచ వికలాంగుల దినోత్సవ వేడుకలో ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడారు. డిసెంబర్ 3న దివ్యాంగులకు పండుగ రోజని దానిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం పలువురు దివ్యాంగులకు లోన్ చెక్కులు, ట్రై సైకిళ్లు, వీల్ చైర్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీసీ జయంత్, యూసీడీ యుగంధర్‌రెడ్డి, కార్పొరేటర్ షఫీయుద్దీన్ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

చాదర్‌ఘాట్: ఓల్డ్‌మలక్‌పేట డివిజన్‌లో రూ. 5.87 కోట్లతో అభివృద్ధి పనులను సోమవారం ఎమ్మెల్యే బలాల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలో అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. ఎలాంటి సమస్యలున్నా తన దృష్టికి తీసుకొస్తే వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటానన్నారు.

అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటించాలి


పనులను పరిశీలిస్తున్న మొద్దు లచ్చిరెడ్డి

ఎల్‌బీనగర్: డివిజన్‌లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యత పాటిస్తూ సకాలంలో పూర్తి చేయాలని బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి అన్నారు. డివిజన్ పరిధిలోని వీరాంజనేయ కాలనీలో నిర్మిస్తున్న కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్ల పనులను సోమవారం ఆయన కాలనీవాసులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. కాలనీలో నెలకొన్న ప్రతి సమస్యను త్వరలో పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ రాజ్‌కుమార్, కాలనీ అధ్యక్షుడు సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు రామయ్య, ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రావు, నాయకులు గంగాధరం సుధాకర్, భాషా, శివ, శంకరయ్య, చెన్నారెడ్డి, బాబు, రమేష్ పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా రక్తదానం చేయాలి


రక్తదాన శిబిరంలో పాల్గొన్న అనిల్‌కుమార్ యాదవ్

మలక్‌పేట: తలసేమియా బాధితుల కోసం రక్తదానం చేయడానికి యువత స్వచ్ఛందంగా ముందుకు రావాలని రాజ్యసభ సభ్యుడు అనిల్‌కుమార్ యాదవ్ అన్నారు. ఆల్ ఇండియా పయామ్ ఏ–ఇన్సానియత్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం మలక్‌పేటలో నిర్వహించిన మెగా రక్తదాన శిబిరాన్ని స్థానిక ఎమ్మెల్యే అహ్మద్ బలాలతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మరిన్ని శిబిరాలు ఏర్పాటు చేసి ఆపదలో ఉన్న వారికి సహాయ పడాలన్నారు. తలసేమియా, కేన్సర్ రోగుల కోసం రక్తం సేకరించడం అభినందనీయమన్నారు. అబు ఐమల్ మద్దతుతో 632 యూనిట్ల రక్తం సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎంఏ అలీమ్‌బేగ్, టీఎస్‌సీఎస్ అధ్యక్షుడు డాక్టర్ చంద్రశేఖర్ అగర్వాల్ పాల్గొన్నారు.

విద్యార్థుల చదువుకు ‘సగౌరా’ చేయూత


విద్యార్థినికి చెక్కు అందజేస్తున్న సత్యనారాయణ

మలక్‌పేట: ప్రతిభ కనబరిచిన పేద విద్యార్థుల ఉన్నత చదువుకు సగౌరా చారిటబుల్ సొసైటీ చేయూతనిచ్చారు. మలక్‌పేటలో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మెడిసిన్ సీటు సాధించిన కే.యోగిత, బీ–ఫార్మసీ చదువుతున్న ఎస్.భారతికి ఆర్థిక సహాయం చేశారు. సొసైటీ అధ్యక్షుడు సత్యనారాయణ ఒక్కొక్కరికి రూ. 25 వేల చెక్కును అందజేశారు. పేద విద్యార్థుల ఉన్నత చదువులకు సహకరిస్తున్న సొసైటీ వారిని పీఆర్‌టీయూటీఎస్ ఉపాధ్యక్షుడు మందడి వెంకట్‌రెడ్డి, నారాయణ, సాంబశివరావు అభినందించారు. కార్యక్రమంలో సొసైటీ సభ్యులు డాక్టర్ ప్రకాశ్, ప్రభాకర్, చంద్రమౌళి పాల్గొన్నారు.

‘వీర శైవ లింగాయత్‌లకే మల్లికార్జునస్వామి దేవస్థానం బాధ్యతలు’


సమావేశంలో పాల్గొన్న సభ్యులు

వనస్థలిపురం: వనస్థలిపురం ఫేజ్–1లోని మల్లికార్జున స్వామి దేవస్థానం వీర శైవ లింగాయత్‌ల ఆధ్వర్యంలో నిర్మితమై, వారి నిర్వహణలో ఉన్న దేవాలయమని ఇతరులకు పాలక వర్గ హక్కులు లేవని వీర శైవ లింగాయత్‌లు పేర్కొన్నారు. సోమవారం వనస్థలిపురం రాజప్పనగర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు శ్రావణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి దివాకర్ లింగం, కోశాధికారి కే.వీరయ్య మాట్లాడారు. ఫేజ్–1లో 1983లో వీర శైవ లింగాయత్‌ల ఆధ్వర్యంలో మల్లికార్జున స్వామి దేవాలయం నిర్మితమై ఇప్పటికి వారి ఆధ్వర్యంలోనే కొనసాగుతోందని శ్రీ శైల జగద్గురు అనుమతులు కూడా ఉన్నాయన్నారు. కొందరు తామే కమిటీ ప్రతినిధులం అన్నట్లుగా ఆదివారం గుడిలో పూజలు నిర్వహించి, మాజీ ఎంపీ మధుయాష్కీగౌడ్, తదితరులను రప్పించి పత్రికల్లో ప్రకటనలు ఇచ్చారని అది తగదన్నారు. వీరిలో కొందరు గతంలో హుండీ, కల్యాణ మండపం తాళాలు పగుల గొట్టగా వారిపై కేసులు పెట్టడం జరిగిందని అన్నారు. వీర శైవ లింగాయత్‌లు కాని వారికి పాలకవర్గం చోటులేదని, దీనిపై తాము న్యాయ పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చంద్రమౌళి, నందీశ్వర్, శైలేష్, శ్రీకాంత్, మల్లికార్జున్, శ్రీనివాస్, కుశాల్ పాల్గొన్నారు.

నల్లా వస్తే రహదారులన్నీ గోదారులే..!

వృథాగా తాగునీరు


పలు ఇళ్ల నుంచి పారుతున్న నీరు


సైదాబాద్ హౌసింగ్‌బోర్డ్ కాలనీలో రహదారిపై ఇలా..

సైదాబాద్: నగర ప్రజలకు హైదరాబాద్ మెట్రో వాటర్‌వర్క్స్ అధికారులు పైప్‌లైన్ల ద్వారా సరఫరా చేసే తాగునీరు చాలా కాలనీల్లో వృథా అవుతుంది. సైదాబాద్, ఐఎస్‌సదన్ డివిజన్ల పరిధిలోని కాలనీల్లో రోజు విడిచి రోజు తాగునీరు వస్తోంది. ఒకో కాలనీలో ఒక్కో సమయంలో నీటి సరఫరా ఉంటుంది. అయితే.. ఏ సమయంలో నీరు వచ్చినా నల్లా వచ్చే రోజు ఆయా కాలనీల్లోని రహదారులు గోదారులను తలపిస్తున్నాయి. సైదాబాద్ డివిజన్ పరిధిలోని సైదాబాద్ హౌసింగ్‌బోర్డు కాలనీలో రోజు విడిచి రోజు ఉదయం నీరు వస్తోంది. పంపుల ద్వారా నీరు సరఫరా అయ్యే రోజు ఈ కాలనీల్లోని చాలా ఇళ్ల నుంచి భారీగా తాగునీరు రోడ్లపై ఏరులై పారుతోంది. వాటర్‌వర్క్స్ అధికారులు, ప్రజాప్రతినిధులు ఏదో ప్రత్యేక రోజుల్లో జలసంరక్షణ చేయాలంటూ తూతూ మంత్రంగా ప్రచారాలు, ర్యాలీలు చేసి చేతులు దులుపుకుంటారు. నీటి సరఫరా జరిగే సమయంలో సంబంధిత సిబ్బంది క్షేత్రస్థాయిలో పర్యటించి తాగునీరు వృథా కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సైదాబాద్ హౌజింగ్‌బోర్డ్ కాలనీలో తాగునీటి వృథా గురించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందన లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఉన్నతాధికారులు స్పందించి తాగునీరు వృథా కాకుండా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

రైతు బజార్‌లో కూరగాయల ధరలు

దిల్‌సుఖ్‌నగర్: సరూర్‌నగర్ రైతుబజార్‌లో కూరగాయల ధరల వివరాలు.. టమాటా రూ.41, వంకాయ రూ.28, బెండ రూ.35, పచ్చిమిర్చి రూ.35, కాకరకాయ రూ.23, బీరకాయ రూ.38, కాలిఫ్లవర్ రూ.23, క్యాబేజీ రూ.26, క్యారెట్ రూ.48, దొండ రూ.31, ఆలుగడ్డ రూ.38, ఉల్లిగడ్డ రూ.44, గోకరకాయ రూ.28, దోసకాయ రూ.21, సొరకాయ రూ13, పొట్లకాయ రూ.23, అరటికాయ రూ.09, చిక్కుడుకాయ రూ.48, చామగడ్డ రూ.35, మునగ రూ.255, చిలుకడదుంప రూ.28, బీట్‌రూట్ రూ.47, కీర రూ.22, బీన్స్ రూ.45, క్యాప్సికమ్ రూ.45. ఈ ధరలు మంగళవారం ఉదయం 9 గంటల వరకు వర్తిస్తాయి.

అక్రమ కట్టడాలపై ప్రజావాణిలో ఫిర్యాదు

చాదర్‌ఘాట్: ఓ కాలేజీపై అక్రమ కట్టడాలు నిలిపివేయాలని కోరుతూ ప్రజావాణిలో కాలనీవాసులు మలక్‌పేట సర్కిల్–6 డీసీ జయంత్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు రాజేష్ మాట్లాడుతూ.. గృహ నిర్మాణానికి అనుమతి తీసుకొని కాలేజీ భవనం ఐదు అంతస్తులు నిర్మిస్తున్నారని రెసిడెన్షియల్ కాలనీలో కాలేజీ నిర్మాణాలు చేపట్టేందుకు జీహెచ్‌ఎంసీ ఎలా అనుమతులు ఇస్తారని ప్రశ్నించారు. స్ఫూర్తి కాలేజీపై అక్రమ నిర్మాణాలు జరుపుతున్నారని ఫిర్యాదు వచ్చిందని వెంటనే విచారణ చేట్టాలని ఆదేశాలు ఇచ్చినట్లు డీసీ పేర్కొన్నారు.


త్వరలోనే సర్వే వివరాల నమోదు పూర్తిచేస్తాం

చాదర్‌ఘాట్: కుటుంబ సమగ్ర సర్వే సమాచారాన్ని ఈ నెల 15వ తేదీ లోపు వివరాల నమోదు పూర్తి చేస్తామని మలక్‌పేట సర్కిల్–6 డీసీ జయంత్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజుకు 5 వేల ఫారాల వివరాలు నమోదు చేయాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. అదే విధంగా రెండు షిఫ్టుల్లో రోజు 100 మంది ఆపరేటర్లు పనిచేస్తున్నారని మలక్‌పేట నియోజకవర్గంలో 58,000 కుటుంబ సర్వే ఫారాలు వచ్చాయన్నారు. నమోదులో తప్పులు దొర్లితే బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

దిల్‌సుఖ్‌నగర్: డివిజన్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ వేగవంతంగా పూర్తి చేయాలని కార్పొరేటర్ రాధాధీరజ్‌రెడ్డి సూచించారు. ఆర్‌కేపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను సోమవారం ఆమె పరిశీలించి మాట్లాడారు. అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు. కాలనీలు, బస్తీవాసులు కూడా తమ తమ ప్రాంతాల్లో కొనసాగుతున్న అభివృద్ధి పనుల్లో భాగస్వాములైతే త్వరితగతిన పూర్తవుతాయన్నారు.

అన్నదానం


అన్నదానం చేస్తున్న ట్రస్ట్ సభ్యులు

చంపాపేట: అన్ని దానాల కన్నా ఆకలిని తీర్చే అన్నదానం గొప్పదని శ్రీమాతా అన్నపూర్ణేశ్వర అన్న ప్రసాద వితరణ ట్రస్ట్ చైర్మన్ భగవాన్‌జీ అన్నారు. సోమవారం ట్రస్ట్ ఆధ్వర్యంలో చంపాపేట మూడు గుళ్ల ఆవరణలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భగవాన్‌జీ మాట్లాడుతూ.. 17 మాసాలుగా అమావాస్య రోజు అన్న ప్రసాదాన్ని వితరణ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రవి, సుశీల్‌కుమార్, సంతోష్, ప్రవీణ్, చింటు, రాజు, వెంకటేష్, రాజేష్, రమేష్, శ్రీను, మహేశ్వర్‌రెడ్డి, హరిలాల్ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు


స్థానికులతో మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

మన్సూరాబాద్: డివిజన్ పరిధిలో నెలకొన్న తాత్కాలిక సమస్యలను తక్షణమే పరిష్కరిస్తున్నట్లు మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి పేర్కొన్నారు. హయత్‌నగర్ పరిధిలోని జేవైఎస్‌కాలనీతో పాటు డీగ్రీ కళాశాల వాకర్స్‌ను సోమవారం కలిసి వివిధ సమస్యలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వాకర్స్, కాలేజీ విద్యార్థులకు ఉపయోగపడేలా ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయిస్తానని తెలిపారు. జేవైఎస్‌కాలనీలో రోడ్డు నిర్మాణానికి అంచనాలు రూపొందించడం జరిగిందని, త్వరలోనే నిధులు మంజూరు చేయించి పనులు ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్, శ్రవణ్‌కుమార్, వెంకటేష్, నర్సింహా, అనుపమరెడ్డి, శివయాదవ్, సందీప్, నర్సిరెడ్డి పాల్గొన్నారు.

వైభవంగా శివ మహాపడి పూజ


పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

ఎల్‌బీనగర్: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధిలోని ఉమారామలింగేశ్వర స్వామి దేవాలయంలో మల్లికార్జున భక్తసమాజం ఆధ్వర్యంలో గురుస్వామి ముద్దగౌని సతీష్‌కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన శివ మహాపడి పూజలో ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ పూజల్లో బీఆర్‌ఎస్ డివిజన్ అధ్యక్షులు కటికరెడ్డి అరవిందరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన


విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న టీటీఐ సిబ్బంది

నాగోలు: విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన ఉండాలని రాచకొండ ట్రాఫిక్ ట్రెనింగ్ ఇనిస్టిట్యూట్ (టీటీఐ) ఇన్‌స్పెక్టర్ అర్జున్ అన్నారు. ఎల్‌బీనగర్‌లోని ట్రాఫిక్ కాంప్లెక్స్‌లో రాచకొండ పిల్లల ట్రాఫిక్ శిక్షణ పార్కుకు రాచకొండ పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన 62 మంది విద్యార్థులు సందర్శించగా పార్కులలోని గోడలపై ఉన్న ట్రాఫిక్ నిబంధనలు, సూచికలు సిగ్నళ్ల గురించి వివరించారు. ఈ సందర్భంగా అర్జున్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించడం బాధ్యతగా భావించాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఇన్‌స్పెక్టర్ అమవర్ధన్‌రెడ్డి, టీటీఐ ఏఎస్‌ఐ సోమ్‌నాథ్, నర్సింహారావు, సిబ్బంది రమేష్ పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకుడు సిద్ధులు


విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు

మహేశ్వరం: ప్రభుత్వ హాస్టళ్లలో విద్యార్థులకు నాణ్యతతో కూడిన భోజనం అందించాలని ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకుడు సిద్ధులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలోని బీసీ హాస్టల్‌ను ఎస్ఎఫ్‌ఐ, సీఐటీయూ నాయకులు సందర్శించి విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హాస్టళ్లలో ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు తీవ్ర అనారోగ్యం పాలవుతున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. హాస్టళ్లలో ఇలాంటి సంఘటనలు జరగడానికి ప్రభుత్వ వైఫల్యమే కారణమని విమర్శించారు. విద్యార్థులు తమ బాధలు చెప్పుకుందామనుకున్న ఇప్పటివరకు రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రి లేరన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ హాస్టళ్లు, పాఠశాలలో నాణ్యతతో కూడిన భోజనం అందించాలని కోరారు. అంతకుముందు హాస్టల్‌లో వంటశాలను పరిశీలించారు. కార్యక్రమంలో సీఐటీయూ మండల కార్యదర్శి ఏర్పుల శేఖర్, ఎస్ఎఫ్ఐ నాయకులు వినోద్, చరణ్‌తేజ, శ్రీకాంత్ పలువురు పాల్గొన్నారు.

నేటి నుంచి ప్రజాపాలన విజయోత్సవాలు

బడంగ్‌పేట్: ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాపాలన విజయోత్సవాలను బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్‌లో పెద్దఎత్తున నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ పి.సరస్వతి ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఉదయం 7 నుంచి 8 గంటల వరకు బడంగ్‌పేట మున్సిపల్ గ్రౌండ్ నుంచి కొత్త మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం మీదుగా బడంగ్‌పేట చౌరస్తా వరకు విజయోత్సవ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ ర్యాలీలో మేయర్, డిప్యూ టీ మేయర్, కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు, అధికారులు, ఎస్‌హెచ్‌జీ మెంబర్లు, ప్రజలు, మహిళలు పాల్గొంటారని తెలిపారు. ఉదయం 8.30 గంటలకు అల్మాస్‌గూడలో మహిళా శక్తి గ్రూప్ యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఉంటుందని పేర్కొన్నారు. 9 గంటలకు శానిటేషన్ మున్సిపల్ వర్కర్లకు సన్మాన కార్యక్రమం, పీపీఈ కిట్ల పంపిణీ ఉంటుందని వెల్లడించారు. 9.30 గంటలకు ఎస్‌హెచ్‌జీ మహిళా సభ్యులతో నిర్వహించే హ్యాండీ క్రాఫ్ట్, ఇతర స్టాళ్ల ప్రారంభోత్సవం, 9.30 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శంకర కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం వద్ద కంటి పరీక్షలు, ఇతర పరీక్షలు నిర్వహిస్తారన్నారు. వీటితో పాటు సాంస్కృతిక కార్యక్రమాలు, మధ్యాహ్న భోజనం ఉంటుందని కమిషనర్ సరస్వతి తెలిపారు. ఈ ప్రజాపాలన విజయోత్సవాలను జయప్రదం చేయాలని చేయాలని ఆమె కోరారు.

‘విద్యుత్ అధికారుల తీరు సరికాదు’



చైతన్యపురి: పాత ట్రాన్స్‌ఫార్మర్లకు సామర్థ్యం పెంచుకోవాలని విద్యుత్ శాఖ అధికారులు నోటీసులు ఇవ్వడంపై శాంతినగర్ కాలనీవాసులు సోమవారం ఆందోళన చేశారు. 20 ఏళ్ల క్రితం నిర్మాణమైన కాలనీలోని పాత అపార్టుమెంట్లు, ఇళ్లకు ట్రాన్స్‌ఫార్మర్ లోడ్‌ను పెంచుకోవాలని నోటీసులు ఇవ్వటం తగదని కాలనీ అధ్యక్షుడు రాజయ్య, సెక్రటరీ చిన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాపాలన పేరు చెప్పి ఇష్టారాజ్యంగా ప్రభుత్వం రూ.లక్షల్లో భారం వేయటం అన్యాయమన్నారు. విద్యుత్ అధికారుల తీరు సరికాదని, డబ్బులు కట్టకపోతే విద్యుత్ కనెక్షన్ తొలగిస్తామని హెచ్చరిస్తున్నారని స్థానిక కార్పొరేటర్ బద్దం ప్రేమమహేశ్వర్‌రెడ్డిని కలిసి వినతిపత్రం ఇచ్చారు. ఈ సమస్యను విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేలా చూస్తానని కార్పొరేటర్ కాలనీవాసులకు హామీ ఇచ్చారు.

గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలి


కేంద్రమంత్రి నితిన్ గడ్కరీతో బాలకృష్ణ గురుస్వామి

సైదాబాద్: గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని బాలకృష్ణ గురుస్వామి కోరారు. సైదాబాద్‌కు చెందిన బాలకృష్ణ గురుస్వామి గోవులు, గో సంతతిని రక్షించాలని కోరుతూ శ్రీనగర్ లాల్‌చౌక్ నుంచి కన్యాకుమారి వరకు గోరక్ష మహా పాదయాత్ర నిర్వహిస్తున్నారు.ఆదివారం రాత్రి మహారాష్ట్రలోని నాగపూర్‌కు చేరుకున్న ఆయన బృందం కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం ఇచ్చారు. దేశవాళీ ఆవులను కాపాడాలని, గో ఆధారిత వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని, గో వధ చట్టాలను తీవ్రతరం చేయాలని బాలకృష్ణ గురుస్వామి కేంద్ర మంత్రిని కోరారు.

ప్రభుత్వ స్థలాలు పరిరక్షించాలి


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న కాలనీవాసులు

ఎల్‌బీనగర్: బీఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి సాహెబ్‌నగర్ గ్రామం సర్వే నం.71/1లో ఉన్న ప్రభుత్వ స్థలాన్ని కబ్జా చేసేందుకు యత్నిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని వేంకటేశ్వర కాలనీవాసులు హయత్‌నగర్ తహసీల్దార్ జానకిని కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ.. ప్రభుత్వ స్థలాల్లో సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని కోరారు. వినతి ఇచ్చిన వారిలో కృష్ణ, భిక్షమయ్య, మనోహరచారి, నరసింహ, అంజయ్య, కోటేష్, గణేష్, రాజు, శారద, సుజాత ఉన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

వనస్థలిపురం: వేడి టీ, కాఫీ, సాంబార్ లాంటి ఆహార పదార్థాలను ప్లాస్టిక్ కవర్లలో తీసుకెళ్లడం, ప్లాస్టిక్ గ్లాసుల్లో తాగడంతో కేన్సర్ బారిన పడే ప్రమాదం ఉందని వైద్యులు హెచ్చరిస్తున్నారని మధుయాష్కీగౌడ్ అన్నారు. యాంటీ పొల్యూషన్ డేను పురస్కరించుకుని జాగృతి అభ్యుదయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన అవగాహన పోస్టర్‌ను సోమవారం వనస్థలిపురంలో ఆయన విడుదల చేశారు. ఈ సందర్భంగా మధుయాష్కీగౌడ్ మాట్లాడుతూ.. ప్రజారోగ్యం, పర్యావరణ పరిరక్షణకు గత 15 ఏళ్లుగా జాగృతి అభ్యుదయ సంఘం చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం చైర్మన్ భావన శ్రీనివాస్, నాయకులు కుట్ల నరసింహాయాదవ్, మకుటం సదాశివుడు, భవాని, స్వర్ణమాధవి, డా.వెంకట్ ఆచార్య, వేణుగోపాల్, ఉదయ్, ఉప్పు వెంకటేశం, నరేందర్ పాల్గొన్నారు.


వేవ్ స్విమ్మింగ్ పూల్‌లో చిన్నారులు

ఉల్లాసంగా..ఉత్సాహంగా

చంపాపేట: చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ శ్రీసరస్వతీ ఉన్నత పాఠశాలకు చెందిన 250 మంది విద్యార్థులు సోమవారం శంషాబాద్‌లోని ఫోర్ట్ గ్రాండ్ వాటర్ పార్కుకు విహారయాత్రకు తరలి వెళ్లినట్లు కరస్పాండెంట్ లలితారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా చిన్నారులు వేవ్‌పూల్, వాటర్ ఫాల్స్, రెయిన్ డ్యాన్స్ వంటి వాటర్ గేమ్స్‌లో ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులను తరగతి గదులకే పరిమితం చేయకుండా వైజ్ఞానిక ప్రదర్శనలు, ఆటల పోటీలతో పాటు విహార, విజ్ఞాన యాత్రలకు తీసుకెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యావేత్త కృష్ణారెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, నర్సింహా, వినయ్, అనిత ఉన్నారు.


ఉపాధ్యాయులతో విద్యార్థులు